సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 13, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్ల యాజమాన్యం పై కఠిన చర్యలు



## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఐకెపి, సొసైటీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయు రైస్ మిల్లర్లు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు తప్పక చేయాలి అలాకాకుండా ప్రభుత్వ మద్దతు ధరకు తక్కువ చెల్లించిన రైతులు పండించిన ధాన్యంలో ఎక్కువ తేమ, తాలు పేరిట తరుగులు విధిస్తూ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ఎగుమతి దిగుమతులు అలసత్వం చేయవద్దు.

మిగతా 2లో

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో

## ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాబోయే పార్లమెంటరీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటరీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామెల్ కాంగ్రెస్ కార్యకర్తలను కోరినారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడినారు, అదేవిధంగా ఈనెల 14న తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన పార్లమెంటు ఎన్నికల నియోజకవర్గస్థాయి సమావేశమును విజయవంతం చేయాలని కోరినారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటరీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట తప్పిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి

## నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

## మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో బొంద పెట్టాలని మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలో నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలిచేలా నియోజక వర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు నిద్ర పోకుండా పని చేయాలని కోరారు. ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించాలన్నారు. ఆరోగ్యం సహకరించుకపోయినా మాజీ సీఎం కేసీఆర్ ప్రజల కోసం పర్యటనలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ విజయం కోసం సమిష్టిగా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు బి లింగయ్య యాదవ్, బి.మల్లయ్య యాదవ్, కె భూపాల్ రెడ్డి, బి భిక్షమయ్య గౌడ్, నరసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ఉంటా ఒక్కసారి ఆశీర్వదించండి

## - బిజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

## - మీ హక్కుల సాధన కోసం ఎల్లవేళల కష్టపడుతా

## - క్లస్టర్ హండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం క్రింద అధిక నిధులు తెస్తా




మునుగోడు, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికులకు అండగా ఉంటానని ఒక్క సారి ఆశీర్వదించండి అని బిజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ చేనేత కార్మికులను కోరారు. శుక్రవారం చేనేత భరోసా యాత్రలో బాగంగా మండల కేంద్రంలో చేనేత కార్మికులకుతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారిన చేనేత కార్మికులకు సరియైన న్యాయం జరగడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతి చేనేత కుటుంబం మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో రాబోయే ప్రభుత్వం బిజెపి పార్టీ అని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించినట్లేతే రాష్ట్రానికి అధిక నిధులు వస్తాయని అన్నారు. ఒక్క సారి ఆలోచించండి మీ బిడ్డగా ఆదరించి నన్ను కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో నన్ను ఒక పార్లమెంట్ సభ్యులుగా ఆశీర్వదించండి అన్నారు. రాబోయే రోజుల్లో నేత కార్మికులకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించుటకు నా శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం తో మీ హక్కుల కోసం పోరాడే వ్యక్తిని అన్నారు. క్లస్టర్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం క్రింద నిధులు తెస్తా అన్నారు. గాడిదకు గడ్డి వేసి అవుకు పాలు పితికితే రావన్నారు. గత ప్రభుత్వాలు నేత కార్మికులకు పట్టించుకోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మొరిలో వేసినట్టే అన్నారు. కాంగ్రెస్ ఓటు వేస్తే అక్కరకురాదని విమర్శిం చారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో కొంత మంది

మిగతా 2లో

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ నందు పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించ బడుతుంది. కావున దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎస్ ఎంపిపిలు, వైస్ పిఎసిఎస్ చైర్మన్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షరాలు, కాంగ్రెస్‌పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యల్లో సకాలంలో పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

# పేదల పక్షపాతి కామ్రేడ్ నాగయ్య

## సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిరంతరం పేదలు కష్టజీవుల పక్షాన పోరాడిన నాయకుడు కామ్రేడ్ వేముల నాగయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో కామ్రేడ్ వేముల నాగయ్య 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కనగల్లు మండల కేంద్రంలో యువజన నాయకుడి రాజకీయ జీవితం ప్రారంభించి మరణించేంతవరకు నికరమైన కమ్యూనిస్టుగా పేదల, మధ్యతరగతి, వృత్తిదారుల హక్కుల కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కనగల్లు మండలంలో పేదలకు భూ పంపిణీ, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్ల పెంపుదల కోసం పోరాటాలు నిర్వహించారని అన్నారు. నలగొండ నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరు కోసం ఎస్ ఎల్ బీసీ సాధన కోసం జరిగిన పోరాటంలో ఆయన కృషి గర్వించదగినదని అన్నారు. కలుగీత కార్మిక సంఘాల బలోపేతం కోసం గ్రామ గ్రామాన సంఘాలు ఏర్పాటు చేసి హక్కులు సాధించి పెట్టడం జరిగిందని అన్నారు. ఎంపీటీసీగా మండల వ్యాప్తంగా అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామాల అభివృద్ధికి ,సంక్షేమానికి ఎంతో కృషి చేశారని అన్నారు. 2016 ఏప్రిల్ 12న అనారోగ్యంతో మరణించారని వారి మరణం సిపిఎం పార్టీకి, పేదలకు తీరని లోటు అని అన్నారు. వారి స్ఫూర్తితో నేడు పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు పామునగుండ్ల అచ్చాలు, జిల్లా కమిటీ సభ్యులు గంజిమురళీధర్, దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, నాయకులు, అవురేషు మారయ్య, కల్లూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులకు సన్మానం




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గడ్డం వెంకట్ రెడ్డి గారిని మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన దాసోజు యాదగిర చారిలను బిజెపి జిల్లా కార్యాలయంలో శాలువతో సన్మానించిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షులు డా" నాగం వర్షిత్ రెడ్డి పిల్లి రామరాజు యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, గడ్డం మహేష్, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, ఆవుల మధు బాకీ నరసింహ గుండ్లపల్లి శాంతి స్వరూప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంను జయప్రదం చేయాలి

## ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః దేవరకొండలో శనివారం జరిగే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణంలో శనివారం సాయంత్రం 03ః30 గంటలకు శివ గార్డెన్ నందు నియోజకవర్గం పార్లమెంటరీ ఎన్నికల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరూ సకాలంలో పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# గుండాల లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం లింగయ్య మృతదేహానికి పార్టీ కండువాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జిల్లా నాయకులు పన్నాల మల్లారెడ్డి, నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, గుండాల దేవలింగం, బండపల్లి సాగర్, కేశవాచారి, బత్తిని వెంకటేష్, శ్రీను, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కులవృత్తులను కార్పోరేట్ వ్యవస్థగా మార్చడమే బిజెపి లక్ష్యం

## బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

### పోచంపల్లిలో చేనేత భరోసా యాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బూర నర్సయ్య గౌడ్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కులవృత్తులను కార్పోరేట్ వ్యవస్థగా మార్చడమే బిజెపి లక్ష్యమని, దేశం, ధర్మం, డెవలప్‌మెంట్, సాధ్యం కావాలంటే అది కేవలం మోడీతోనే సాధ్యమని భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బిజెపి చేనేత భరోసా యాత్రను ఆయనతోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి మహాజన సంఘ ప్రతినిధులతో చేనేత రంగంలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత, కులవృత్తులని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరచడమే బిజెపి లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా చేనేత రంగానికి అత్యంత ప్రాచుర్యాన్ని కల్పించింది బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమైందని ఆయన అన్నారు. చేనేత కంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలంటే చేనేత దినోత్సవం బిజెపి ప్రభుత్వానికి సాధ్యమైందని ఆయన తెలిపారు. నాటి బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేనేతల సమస్యలు పట్టించుకోకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నాయని వారు అన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన నేను చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో లోక్ సభ స్పీకర్ కి కూడా చేనేత వస్త్రాలను అందించి వాటిని ధరించి ప్రాచుర్యం కల్పించాలని నా వంతుగా కృషి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మోత్కూర్ ,పోచంపల్లి సొసైటీలకు 10 కోట్లు తీసుకొచ్చి కార్మికులకు అందించామని ఆయన గుర్తు చేశారు.లోక్ సభలో మోడీ ప్రభుత్వం వస్తే పూర్తిస్థాయిలో చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ అన్ని విధాలుగా కృషి చేయడానికి ముందుంటుందని ఆయన తెలిపారు .చేనేత సొసైటీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఆయన అన్నారు. గడచిన పదేళ్లలో ఒక్కసారి కూడా సంస్థల ఎన్నికల నిర్వహించకుండా సొసైటీ నిర్వీర్యం చేసి చేనేత అభివృద్ధికి





ఆటంకం కలిగించాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక చేనేత కార్మికులు ఉన్న జిల్లాగా ఉన్న కూడా ఏ విధమైన అభివృద్ధికి తావివ్వకుండా నిర్వీర్యపరిచారని వారు తెలిపారు. బిజెపి ప్రభుత్వమే చేతివృత్తుల అభివృద్ధి పరచడం లక్ష్యంగా ముద్ర రుణాలు అందించి వారి జీవితాలకు బాసటగా నిలిచిందని వారు అన్నారు. సబ్సిడీ కూడా అందించి మరోసారి వారి అభివృద్ధిలో బాట వేస్తున్న ప్రభుత్వం బిజెపి అని ఆయన తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో చేతి వృత్తుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపికి మరోసారి ఆశీర్వదించి మోడీ ప్రభుత్వాన్ని గెలిపించాలని రానున్న ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, కర్నాటి ధనంజయ, బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దోనూరు వీరారెడ్డి, సీ, న్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నం శివకుమార్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, అసెంబ్లీ కన్వీనర్ చెక్క కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పకీరు రాజేందర్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి,బిజెపి మండల ,పట్టణ శాఖ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, డబ్బికార్ సాహెష్,మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ ,కొంతం శంకర్ గౌడ్, కేసారం కృష్ణారెడ్డి, పట్టణ నాయకులు ఏలే శ్రీనివాస్, తండ రమేష్, నాయకులు వినయ్, చెరుకు వెంకటేష్, బండిరాల సుశీల, వంగూరి రాజు ,ఒంటెద్దు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్ల యాజమాన్యం పై కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

వేసవి నేపథ్యంలో అవసరమైతే ఎక్కువ మంది అమాలీలను ఏర్పాటు చేసుకోవాలి. మిల్లుల వద్ద దిగుమతి చేసుకోకుండా కాలయాపన చేయరాదని, మిల్లు యజమానులు తూకం తక్కువగా వచ్చిందని మరోసారి తరుగు పేరిట మిల్లుల వద్ద ధాన్యం తరుగు ఇస్తేనే లారీ నుండి దిగుమతి చేసుకుంటామని ఇబ్బందులు పెట్టరాదని హెచ్చరించారు. తూకంలో మోసం గానీ, తేమ, తాలు పేరిట కింటాల్‌కి కొంత తరుగు అని చేస్తే మా యొక్క వాట్సప్ నెంబర్ 8712670164 కు సమాచారం తెలిపితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ఉంటా ఒక్కసారి ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)

స్వార్ధ రాజకీయాల వలన క్షేత్ర స్థాయిలో చేరుతలేవన్నారు.కేంద్రంలో నరేంద్ర మోది కుల వృత్తిని పెంచి అభివృద్ధి చెందడానికి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టరన్నారు. కొంత మంది మోసపూరిత రాజకీయ రంగులతో హాండ్లూమ్, ప్రింటెడ్, పవర్ రూంల పేరుతో సర్వ నాశనం చేశారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు దోనూరి వీరా రెడ్డి, కర్నాటి ధనుంజయ్, దాసరి మల్లేష్, బొడ్డు నాగరాజు గౌడ్,మిర్యాల వెంకటేశ్వర్లు, ముంగీ దనంజయ్య, బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య, ఒబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్ చేనేత సంఘం మండల అధ్యక్షులు మిర్యాల మధుకర్, చెరుకు సైదులు, కొంగరి కృపానందం, శీర్గమల్ల హరిబాబు, పోలే వెంకటేశ్వర్లు, ఎండీ మాజిద్, ఎండీ సాజిద్ ముచ్చపోతుల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాములు దగ్ధం



చిలుకూర్ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వెనుక ఉన్నటువంటి జేజే నగర్ కాలనీ వాసులు పశు మేత కోసం సిద్ధం చేసిన గడ్డివాములు శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆకస్మికంగా మంటలు చెలరేగి మూడు గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వారం రోజుల క్రితం ఇక్కడే రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు వాటికి మంట పెట్టారని బాధితుడు యస్ రాంబాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వాటిని ఆర్పివేసి వారం రోజులు అవుతుంది. వాటి అడుగుబాగంలో ఉన్నటువంటి నిప్పులు ఆరకపోవడం, ఎండ తీవ్రతకు గాల తోలడంతో అవి పక్కనే ఉన్న గడ్డివాములకు అంటుకొని ఒక్కసారిగా మూడు గడ్డివాములు కాలిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 50,000 వరకు నష్టం వాటిల్లిందని బాధజతులు మల్లెపంగు నారాయణ, ముదిగొండ కనకయ్య, మల్లెపంగు పిచ్చయ్య తెలిపారు. స్థానికులు చూసి 101కి సమాచారం ఇవ్వగా ఫైర్ ఇంజన్ వచ్చేలోపే మూడు గడ్డివాములు పూర్తిగా కాలి బూడిదఅయ్యాయని వారు తెలిపారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే వుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే.

# గూడ మధుసూదన్‌కు నివాళులర్పించిన పలువురు



గుండాల, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంల సుద్దాల గ్రామానికి చెందిన యువ నాయకుడు గూడ మధుసూధన్ గౌడ్ ఆకస్మిక మరణం చెందగా అతడి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబం సభ్యులను పరిమార్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



***గుండాల :*** తెలంగాణ ఉద్యమంలో గూడ మధుసూధన్ గౌడ్ పాత్ర కీలకమైనదని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. గూడ మధుసూధన్ ఆకస్మిక మరణం పట్ల సొంత గ్రామమైన సుద్దాలలో మధుసూధన్ పార్థీవదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. గుండాల మండలం విభజనలో మధుసూధన్ యొక్క పాత్ర ముఖ్యమైనదని , పోరాట ఫలితమే గుండాల మండలాన్ని యాదాద్రిలో కలిపారని ఆయన తెలిపారు.

# వైభవంగా వసంత నవరాత్రి ఉత్సవాలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రికి అనుబంధంగా ఉన్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామి వసంత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 4వరోజు శుక్రవారం శివాలయంలో నిత్యారాధనలు, శ్రీసీతారామ హనుమత్ మూలమంత్ర జపాలు చేపట్టారు. అనంతరం దశ శాంతి పంచసూక్త పారాయణాలతో అభిషేకం చేశారు. అలాగే శ్రీసీతారామ హనుమత్ మూర్తులకు శతనామార్చనలు, ఆధ్యాత్మిక రామాయణ పారాయణం, సహస్రనామార్చనలు, నివేధన, నీరాజన, మంత్ర పుష్ప వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తి, పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న భీమ్ యాత్రను విజయవంతం చేద్దాం

## – ప్రమోద్ కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల 14వ తేదిన భీమ్ యాత్రను విజయవంతం చేయాలని కోరుతు మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డు, బహర్‌పేట, సింగన్నగూడెం, కాలనీలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాటలాడుతు ప్రతి ఒక్కరికి అంబెద్కర్ జీవిత చరిత్రను తెలుసుకోవలసిన అవసరం అని, ప్రతి ఇంటిలో అంబెద్కర్ పుస్తకంను కూడ ఉంచుకోవాలని అన్నారు.అలాగే ఈనెల 5వ తేది నుంచి 14వ తేదిన జరుగుతున్న మహనీయుల జయంతి కార్యక్రమములను విజయవంతం చేయాలని అన్నారు. ఈనెల 14న జరుగుతున్న భీమ్ యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొన్ని మన శక్తి ఎమిటో చూపించుకోవలసిన సమయం అసన్నమైనదని తెల్పారు.ఈ కార్యక్రమములో ఈరపాక నర్సింహ,ఎండి ఇమ్రాన్, సిరపంగ శివలింగం,ఇటుకల దేవేందర్,నిలుకొండ శివశంకర్,బర్రె ప్రమీల, బుగ్గ జయ,కర్తాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రచార రథాలు ప్రారంభం





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి చెందిన నియోజకవర్గ ప్రచార రథాలను అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ప్రారంభించారు. బీజేపీ సీనియర్ నాయకులు నూనె సులోచన, బండారు కవిత అమరేందర్‌రెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవేటి శ్రీనివాసరావు, చిట్టిబాబు, నాగేంద్ర చారి, కృష్ణ ప్రసాద్, దున్నా సతీష్ రెడ్డి, దేవరశెట్టి సత్యనారాయణ, ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, సతీష్, మునగాల శ్రీనివాసులు, బండారు శోభారాణి, పాపయ్య, సైదులు పాల్గొన్నారు.

# రైతులకు రూ॥500 బోనస్ ఇచ్చేవరకు కాంగ్రెస్‌పై పోరాడుతాం

## – బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటివల తెలంగాణ శాసన సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీలలో భాగంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇచ్చే వరకు రైతులతో కలసి బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని భువనగిరి బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా మాటలాడుతు రాష్ట్రంలోని రైతులు పండించుతున్న వరి ధాన్యంతో పాటు మొక్కజోన్న, కందులు, సోయాబిన్, పత్తి,మిర్చి,పసుపు,ఎర్ర జోన్న,చెరుకు,జోన్నలు లాంటి పంటలకు ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధర ఇవ్వకపోతే ఎంపి ఎన్నికలలో రైతులతో కలసి పోరాటాలను చేస్తామని హెచ్చరించారు.

# ఈ నెల 15 వరకు నీటి సరఫరాలో అంతరాయం

## హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేయాలని సూచన

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : మిషన్ భగీరథ మెయిన్ గ్రిడ్ పైపులైన్ గరిడేపల్లి వద్ద రిపేర్ వచ్చిన కారణంగా ఈ నెల 15 వరకు మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మీ ప్రాంతంలో నీటి అవసరం ఏర్పడితే హెల్ప్ డెస్క్ నెంబర్లు పై రాజురెడ్డి 83744 54641, రంగాచారి 70133 18565, హనుమంతరావు 96661 64973 నెంబర్లలో సంప్రదించాలన్నారు. హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేస్తే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తారని వివరించారు.

# ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలసిన ఎన్నారై బృందం



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిదిలోని దీప్తి హోటల్‌లో మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని యూకే, ఆస్ట్రేలియాకు చెందిన ఎన్నారై బృందం సభ్యులు మర్యాద పూర్వకంగా కలసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిరెడ్డిని ధారీ మోజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కలసిన వారిలో విక్రమ్,అడ్డు శివ,పులిగిల్ల రవి,చామర్తి రామారావు,కాంగ్రేస్ నాయకులు బర్రె జహంగీర్,పంజాల రామాంజనేయులు గౌడ్,హీరేకార్ శ్రీను,పిట్టల బాలరాజు, ఈరపాక నరసింహ,పదిగెల ప్రదీప్,పుట్టగిరిష్ కుమార్,చిన్నా,మైలారం వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం యాదగిరిగుట్టలో

## – ఎరుకల వెంకటేశ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్:ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హల్‌లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారని, అందుకు తుర్కపల్లి మండల స్దాయి నుండి కాంగ్రేస్ శ్రేణులు అత్యధిక స్దాయిలో పాల్గోని విజయవంతం చేయాలని మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఎరుకల వెంకటేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాటలాడుతు ఈ సమావేశం నకు భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్,మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి,జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు సంజీవరెడ్డి పాల్గోంటున్నారని తెల్పారు.

# యువ చపల్‌ను విజయవంతం చేయండి

## – పట్నం కపిల్

భువనగిరి మేజర్‌న్యూస్:యాదాద్రిభువనగిరి జిల్లా యువ మోర్చా జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాటలాడుతు భారత ప్రదాని మూడవ సారి ప్రదాని కావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.అదేవిదంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మోజార్టితో గెలిపించుకోవాలని అన్నారు.అందుకు యువ మోర్చా నిరంతరం పని చేయాలని అన్నారు.కేంద్ర కమీటి ఇచ్చిన యువ చపల్ కార్యక్రమమును ప్రతి శక్తి కేంద్రం వరకు తీసుకుపోవాలని నవయువ ఓటర్లను కలసి నరేంద్ర మోడి చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ది కార్యక్రమములను వివరించాలని తెల్పారు.ప్రతి మండలంలో యువ సమ్మేళనం,ఆసేంబ్లీ వారిగా యువ సమ్మేళనాలను నిర్వహించి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి,ప్రదాన కార్యదర్శులు దిండు బాస్కర్,దయ్యాల కుమార స్వామి,మణికంఠ,తదితరులు పాల్గోన్నారు.



# సమాచార హక్కు చట్టం-2005 సదస్సును జయప్రదం చేయండి

**- కొడారి వెంకటేష్**



భువనగిరి మేజర్‌న్యూస్ః సమాచార హక్కు చట్టంపై భువనగిరి పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో శనివారం ఉదయం 11గంటలకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారని, ఈ సదస్సును జయప్రదం చేయాలని యాదాద్రిభువనగిరి జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమీటి సభ్యులు కొడారి వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాటలాడుతు ప్రతి ఒక్కరికి సమాచారం హక్కు చట్టం గురించి తెలుసుకోవలసిని అవసరం ఎంతైన ఉన్నదని అన్నారు. పాలనలో పారదర్శకత,జవాబుదారి తనం కేవలం ఆర్టీతోనే సాధ్యం అని తెల్పారు. అవనీతి రహిత సమాజం కోసం చట్టంను ఉపయోగిచుకోవాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో సబాద్యక్షులుగా సమాచార హక్కు వికాసం సమితి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఘుర్షీద్ పాషాతో పాలు పలువురు పాల్గోంటున్నారని తెల్పారు.

# హక్కుల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి యండి జహంగీర్‌ను గెలిపించండి

**- కొండమడుగు**



భువనగిరి మేజర్‌న్యూస్ః నిత్య ప్రజల సమస్యల పైన పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థి యండి జహంగీర్‌ను రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి నుండి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కొండమడుగు నర్సింహ కోరారు. ఈ సందర్భంగా మండల పరిదిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామములో ఇంటింటికి తిరిగి సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో దయ్యాల నర్సింహ,కొండా ఆశోక్,కూకుట్ల కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా పాశం భాస్కర్ అన్న జన్మదిన వేడుకలు

**- గజరాజ్ కాశినాథ్**

భువనగిరి(ఆత్మకూర్), మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ జన్మదినం సందర్బంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ ఆద్వర్యంలో పండులు పంపిణి చేసారు. ఈ సందర్బంగా గజరాజ్ కాశినాథ్ మాటలాడుతు భాస్కరన్న నిండునూరేళ్ళు జీవించాలన్న భగంతున్ని ప్రార్దించినట్టు తెల్పారు. భాస్కరన్న సారధ్యంలో జిల్లాలో బిజెపి ఓటు బ్యాంక్ పెరుగుతుంది అని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలా ఇంద్రారెడ్డి,కిసాన్‌మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ,మండల ప్రదాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి,ఆత్మకూర్ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య,సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారు సాయి కిరణ్ తదితరులు పాల్గోన్నారు.



### భువనగిరి పార్లమెంట్ పరిధిలో చేనేత

# గ్రామాల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి



చండూర్ మేజర్ న్యూస్ః మున్సిపాలిటీకి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య విచ్చేసి చేనేత కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని నన్ను గెలిపిస్తే మీ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, నాకు ఓటు వేసి గెలిపించాలని మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల వెంకన్న, సోమ నర్సింహా, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరా రెడ్డి, కర్నాటి ధనుంజయ, మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, బూత్ అధ్యక్షులు చెరుపల్లి కృష్ణ, నాయకులు గంజి బీస్మలింగం, దాసరి మల్లేశం, కడియం రామచంద్రయ్య, లింగాల హరనాథ్ రెడ్డి, ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ బోడ ఆంజనేయులు, కాసాల జనార్ధన్ రెడ్డి, బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, జిల్లా నాయకులు నకిరేకంటి లింగస్వామి, ఇరిగి ఆంజనేయులు, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు బొబ్బల శివ, దుస్స గణేష్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, పడసబోయిన శ్రీను, శివర్ల యాదయ్య, చేనేత కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోరికి గురైన ఫోన్‌ను బాధితునికి అందించిన పోలీస్ సిబ్బంది



చండూర్ మేజర్ న్యూస్ః గత పది రోజుల క్రితం అంగడిపేట గ్రామానికి చెందిన చేరుపల్లి శివాజీ తండ్రి హరిబాబు అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా తన యొక్క సామ్‌సంగ్ మొబైల్ ఫోన్‌ని పోగొట్టుకుని వెంటనే చండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఫోన్ ట్రేస్ చేసి శుక్రవారం రోజు తన యొక్క మొబైల్ ఫిర్యాదుదారునికి అప్పగించారు. ఫోన్ చేధించిన పోలీసులకు అతను కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు చలువ పందిళ్లు ఏర్పాటు

### ఎంపిడిఓ కరుణాకర్, ఏపిఓ సూర నాయక్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః ఎంపిడీఓ కరుణాకర్ బాల్నేపల్లి, చిట్యాల, అడవిదేవులపల్లి గ్రామపంచాయతీలలో శుక్రవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పని జరిగే చోట కూలీలకు వసుతులు నీడ కొరకు చలువ పందిళ్లు ఏర్పాటు, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లను అదేశించడం జరిగింది. అడవిదేవులపల్లి, చిల్యాలలో దగ్గరుండి పందిరి ఏర్పాటు చేయించడం జరిగింది.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నుండి బిఆరెస్,ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి. బొమ్మలరామారం మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిడి రాంరెడ్డి యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. విరితో పాటు హాజీపూర్, చౌదరిపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలిచిన వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆలేరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బీర్ల ఐలయ్యని గెలిపించినట్టుగానే ఎంపీ ఎలక్షన్స్‌లో భారీ మెజార్టీ ఇచ్చి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీల అమలు చేసిందని, రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయ్ లు, 25గ్యారెంటీలను కూడా పార్లమెంట్లో మన అభ్యర్థిని గెలిపించుకుంటే రాష్ట్రంలో ఇటు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో అమలు చేసుకోవచ్చని బీర్ల ఐలయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో చౌదరిపల్లి గ్రామ శాఖ, బొమ్మలరామరం మండలం యాదవ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ హజీపూర్ గ్రామం నుండి మెట్ల నవీన్ వార్డు సభ్యుడు, శ్రీనివాస్ గౌడ్, నిర్మల ఎల్లా గౌడ్, ఫకీర్ బుచ్చిరెడ్డి, రామిడి సంజీవరెడ్డి, రామిడి మాదిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పూర వెంకట గౌడ్, రవి గౌడ్ ,యాదగిరి, వెంకటేష్, ప్రవీణ్, రాజకుమార్, రాంరెడ్డి, మహేష్, గణేష్ ,జాంగిర్ ,సాయి గౌడ్, అజయ్, చౌదరిపల్లి గ్రామం నుండికూకుట్ల ఈశ్వర్ యాదవ్, ఊర బిక్షపతి, గుండ బోయిన కృష్ణ,కొడిమ్యాల బల్ రెడ్డి, పొన్నాల నారాయణరెడ్డి, ఎనగండ్ల నరేష్, కోట శ్రీధర్, కోట నరసింహ, నరేందర్, జాంగిర్,రాజు, రవి తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# బీజేపీ ప్రచార రాధాలను ప్రారంభం చేసిన నల్గొండ ఎంపి అభ్యర్థి సైదిరెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో ఎన్నికల ప్రచారం కోసం ప్రచార రథాలని నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షులు డా " నాగం వర్శిత్ రెడ్డిలు బిజెపి జిల్లా కార్యాలయం వద్ద ప్రచార రథాలకు పూజా కార్యక్రమం నిర్వహించి భారతీయ జనతా పార్టీ జెండాను ఊపి ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిజెపికి పట్టం కట్టి కుటుంబ రాజకీయాలను బొంద పెట్టాలి భారతీయ జనతా పార్టీ గెలిచిన వెంటనే యువతకు 50 వేల ఉద్యోగవకాశాలు కల్పిస్తాము 400 సీట్ల మెజారిటీతో అధికారంలోకి రాబోతున్నాము దేశం సురక్షితంగా ఉండాలంటే నరేంద్ర మోడీ గారి పాలనతోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి రెడ్డి, పిల్లి రామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గాయం భూపాల్ రెడ్డి, దాసోజు యాదగిరచారి, గడ్డం మహేష్, నీరజ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కనకయ్య గారు యువమోర్చా ప్రధాన కార్యదర్శి కిరణ్, కార్యదర్శి శాంతి స్వరూప్, కనగల్ మండల అధ్యక్షుడు పులకర బిక్షం, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, అనుముల దేవి, సుధాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆందోళనలో జర్నలిస్టుల జీవితాలు

● యువ ఫోటో జర్నలిస్టు నర్రె రాజేష్ సంస్మరణ సభలో వక్తల అభిప్రాయం

●- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వృత్తిలో సవాళ్ళు, విపరీతమైన పని ఒత్తిడి, సమయ పరిమితులు, తక్కువ వేతనాలతో జర్నలిస్టుల జీవితాలు ఆందోళన కరంగా మారాయని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. యువ ఫోటోజర్నలిస్టు నర్రె రాజేష్ 41 సంవత్సరాల చిన్న వయస్సులో మన మధ్య నుండి అతని ఆకస్మిక అదృశ్యం, దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ఇటీవలే గుండెపోటుతో మరణించిన యువ ఫోటోజర్నలిస్టు నర్రె రాజేష్ సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సభ కు తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్ అధ్యక్షత వహించగా కె. శ్రీనివాస్ రెడ్డి తోపాటు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖాజా విరహత్ అలీ, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ప్రధాన కార్యదర్శి శిగా శంకర్ గౌడ్ , నర్రె రాజేష్ సతీమణి లావణ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం తరపున నర్రె రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ఫోటోజర్నలిస్టులు మరియు వీడియో జర్నలిస్టులు ఆందోళనలు, హింసాత్మక సంఘటనలు తమ కెమెరాలలో బంధించడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, వృత్తిలో ఉండే కష్టనష్టాల గురించి పెద్దగా పట్టించుకోకుండా వారి చుట్టూ ఉన్న కఠినమైన వాస్తవాల చిత్రాలు ప్రపంచం ముందు ఉంచేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. హింసాత్మక సంఘటనలు చిత్రించే సమయంలో మరణించడం, గాయాలవడం తోపాటు వృత్తి ఒత్తిడితో ఫోటోజర్నలిస్టుల ఆరోగ్యాలు క్షిణిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయా పత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా సేవలందించిన నర్రె రాజేష్, ఎంతో బాధ్యతగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడని ఆయన కొనియాడారు. మీడియాకు ఫోటో జర్నలిస్టులు కళ్ళు, చెవుల లాంటి వారన్నారు. పత్రికల్లో వార్తలకు సాక్ష్యంగా నిలిచేది ఫోటోలేనని, ఆ ఫోటోల కోసం ఫోటో జర్నలిస్టులు పడే తిప్పలు వర్ణనాతీతమని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పాత్రికేయ వృత్తి అభద్రత, అత్యంత ప్రమాదకరమైనట్లు ప్రజాస్వామిక దేశాలకు ఐక్యరాజ్య సమితి ఎప్పుడో సూచించిందని ఆయన గుర్తుచేశారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత పై మీడియా సంస్థల యాజమాన్యాలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. నర్రె రాజేష్ భార్యకు పెన్షన్ తోపాటు ఆయన పిల్లలకు విద్యనందించడానికి మీడియా అకాడమీ సహాయం అందజేస్తుందని కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ మాట్లాడుతూ... ప్రాణాలను పణంగా పెట్టి మీడియా రంగంలో వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోటో, వీడియో జర్నలిస్టుల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో లాఠీలను, తూటాలను, కేసులను లెక్కజేయకుండా ఫోటో జర్నలిస్టులు పోషించిన సాహసవంతమైన పాత్ర అభినందనీయమన్నారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం నాటి నుండి నేటివరకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో పలకరించే రాజేష్ ఆకస్మిక మృతి తమను ఎంతో కలచివేసిందని, అతని కుటుంబానికి చేయూతనిస్తామని విరాహత్ పేర్కొన్నారు. హెచ్యూజే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ... నర్రె రాజేష్ మృతితో తమ సంఘం క్రియాశీలక సభ్యుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, జేఎన్జేహెచ్ఎస్ అధ్యక్షులు బొమ్మగాని.కిరణ్ కుమార్, అధికసంఖ్యలో ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు చెన్నమనేని స్రవంతి ప్రచారం

హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం గెలిపించాలని కోరుతూ మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యురాలు చెన్నమనేని స్రవంతి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి కరపత్రాలు అందజేసి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీగా కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రశ్నించి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశారని విమర్శించారని కార్పొరేషన్లు పెట్టి, తప్పుడు జి ఎస్ డి బి ప్రకటించి ఎఫ్ ఆర్ బి ఎం పెంచుకున్నారని కాంగ్రెస్ నేతలు చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చే హామీలు అమలవుతాయో లేదో అన్న సోయి ఉండాలి కదా అని. సోయి ఉండి, ఎన్ని అబద్ధాలైనా చెప్పి, అవగాహన ఉండి హామీలిచ్చారన్నది కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. అధికారం లేని నాడు ఒకమాట, ఉన్ననాడు మరో మాట కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారున్నారు. ఐదు దశాబ్దాల పాటు



దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని స్వతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా, రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని ప్రచారం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఎన్నికల్లో గెలవడం కోసం జిల్లాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు. మహిళలు సైతం భారతీయ జనత పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## శివ సాయి కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : బోయిన్ పల్లి డైరీ ఫామ్ రూట్ లో శ్రీనివాస్ రెడ్డి, మనోహరల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ సాయి బాంకెట్ హాల్ ను శుక్రవారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో శుభకార్యాలు నిర్వహించు కునేందుకు ఇలాంటి బాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, సత్తిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు అడ్డంగా దొరికిన పేకాటరాయుళ్లు

మాదాపూర్‌లో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : రహస్యంగా పేకాట స్థావరంలో పేకాట ఆడుతున్న 9మందిని పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ. 2.71 లక్షల నగదు, 9 మొబైల్ ఫోన్ లు, 2 సెట్ల ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రనాయక్ తండాలోని ఓ అపార్ట్మెంట్లో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ టీమ్, మాదాపూర్ పోలీసులు ఆ అపార్ట్మెంట్ పై గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. నిర్వాహకుడు ముద్దాల వెంకట కృష్ణారావు తో పాటు మొత్తం 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నగదు, సెల్ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్కు తరలించారు.

## సైన్స్ యూనివర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; చైతన్యపురి: సైన్స్ యూనివర్స్ ( స్పిరిచ్యువల్ ) ఆధ్యాత్మిక విభాగం ధ్యానమనోప్రస్థానం, ఆధ్యాత్మిక విశ్వగురువు, వైజ్ఞానిక ఋషి శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో ఈ రోజు చైతన్యపురిలో ఎల్.బి. నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ , చైతన్యపురి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గురుస్వామి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలవేంద్రం ఏర్పాటుచేయటం జరిగిందని,తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు వెంకటస్వామి, నర్సింహారెడ్డి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం

### నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజగిరి గడ్డపై ప్రజల సహకారంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని టీపీసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భూపతి రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాత కొత్త నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మల్కాజగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, శ్రీనివాస్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, శ్రీ హర్ష, ఆమంచి, మురిగేశ్, ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఏ పార్టీ ఢీకొనలేదు

## ఎమ్మెల్యే మందుల సామేల్



శాలిగౌరారం మేజర్‌న్యూస్ః రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఏ పార్టీ ఢీ కొనలేదని, ప్రధాని మోదీ ని ఈ ఎన్నికల్లో ఇంటికి పంపడం ఖాయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన నూక కిరణ్ కుమార్, శాలిగౌరారం ఎంపిటిసి జోగు సైదమ్మ-శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచులు జటంగి శంకర్, గౌర వీరయ్య చ బండారు శంకర్, షేక్ ఖాషీంబి, శ్రీరామదాసు రాజు, షేక్ జహంగీర్, నూక కిషోర్, జమ్ము అశోక్‌తో పాటు మరో వంద మంది వివిధ గ్రామాల నుండి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చెవిటి వెంక న్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, చాడ సురేష్ రెడ్డి, చామల మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా






యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం. 46,39,078.

# ధాన్యం కొనుగోలు సిబ్బంది నిర్లక్ష్యం... ధాన్యం లోడు నేలపాలు

- సామార్థ్యానికి మించి అధికలోడు వేయించిన కొనుగోలు సిబ్బంది
- ధాన్యం బస్తాలను మిల్లుకు తరలించుటలో సిబ్బంది నిర్లక్ష్యం
- హుటాహుటిన హమాలీ లను తీసుకువచ్చి లోడ్ చేయించిన కొనుగోలు సిబ్బంది
- వర్షం పడితే అంతే సంగతులు....?
- కొనుగోలు సిబ్బంది పట్టించుకోకపోవడం వలనే ధాన్యం లోడ్ కూలిపోయిందనీ రైతుల అవేదన







మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయినప్పటికీ కొంత మంది ధాన్యం కొనుగోలు సిబ్బంది నిర్లక్ష్యం వలన ధాన్యం లోడు నేలపాలు అయింది. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం మండలంలోని కచలాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొంత మంది రైతులవి ధాన్యం కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుకు తరలించేందుకు లారీ ఆఫీస్ కు సమాచారం ఇవ్వగా టీఎస్ 30టి 1368 నంబర్ గల 12 టైర్ల బండి లారీనీ కొనుగోలు కేంద్రానికి పంపించారు. అనంతరం లారీలో ధాన్యాన్ని లోడ్ చేసేటప్పుడే కొనుగోలు సిబ్బంది నిర్లక్ష్యం వలన ధాన్యం కూలిపోయిందని కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ వాపోయారు. అయిన అలానే ఎత్తవలసిన లోడ్ కంటే ఎక్కువ బస్తాలను లోడ్ చేశారన్నారు. సుమారుగా 12 టైర్ బండి లారీలో 750 బస్తాలను లోడ్ చేయవలసి ఉన్నది.కానీ కొనుగోలు సిబ్బంది నిర్వాకం వలన ఏం కాదు అనే నిర్లక్ష్యంతో లారీలో 830 బస్తాలను యెత్తి పాసింగ్ 26 టన్నులకు మించి 33 టన్నులకు లోడ్ చేశారు. దీంతో కొనుగోలు కేంద్రం నుండి మిల్లుకు తరలించేందుకు లారీ బయలుదేరగా మండల కేంద్రంలోని చిట్యాల రోడ్డు బ్రిడ్జి వద్ద రాగానే బస్తాలు కూలిపోయి ధాన్యం నేలపాలు అయింది దీంతో రోడ్డు వెంబడి పోయే రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన ధాన్యం నేలపాలు కావడం పట్ల తీవ్ర ఆందోళనకు గురయ్యారు.విషయం తెలుసుకున్న పిఎసిఎస్ కొనుగోలు సిబ్బంది హుటాహుటిన హమాలీలను తీసుకువచ్చి నేలపాలు అయిన ధాన్యాన్ని లోడు వేసుకొని మిల్లుకు తరలించారు. దీనిని చూసిన రైతులు గుండె తరుక్కుపోయి దాన్యం లోడు చేసేటప్పుడు సిబ్బంది దగ్గరి ఉండి సరియైన సలహాలు సూచనలు చెప్పకపోవడం వల్లనే ఈ విధంగా జరిగిందని సూర్య ప్రతినిదితో కలిసి చెప్పారు.12 టైర్ బండికి 26 టన్నులకు పాసింగ్ ఉన్న 33 టన్నులకు సరిపోను 830 బస్తాలు అధికలోడు వేశారన్నారు. కొనుగోలు సిబ్బంది నిర్వాకం సరిగా లేదని కొంతమంది రైతుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి దగ్గరుండి చూసుకోవాల్సిన సిబ్బంది మ్యాచర్ చూసామా, బస్తాలు ఈచ్చామా, లోడ్ వేసామా అన్న చెందగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు సిబ్బందికి సరియైన సలహాలు సూచనలు ఇచ్చి ధాన్యాన్ని మిల్లులు తరలించేతప్పుడు చాలా జాగ్రత్తగా ధాన్యం లోడును సక్రమంగా వేసే విధంగా ఆదేశాలు ఇచ్చి మిల్లులకు తరలించే విధంగా చూదాలని రైతులు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం యువతకు గొప్ప వరం

## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

## స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీగా రామానంద తీర్థ సంస్థ అప్ గ్రేడ్

## స్కిల్ డెవలప్‌మెంట్‌లో యువతకు ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం యువతకు గొప్ప వరం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలోని రామానంద తీర్థ గ్రామీణ సంస్థను చిన్నారెడ్డి సందర్శించారు. సంస్థ ప్రాంగణం అంతా కలియ తిరిగి శిక్షణా కార్యక్రమాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ గదులను చిన్నారెడ్డి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆ సంస్థ డైరెక్టర్ లక్ష్మీ సహా సిబ్బందితో సమావేశమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీగా రామానంద తీర్థ సంస్థ అప్ గ్రేడ్ చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని, యువతీ యువకులకు గొప్ప వరం అని ఆయన పేర్కొన్నారు. త్వరలో 30 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రభుత్వ పరంగా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్ కూడా యువతకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 10 ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ నోడల్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు నెలకొల్పనున్నట్లు ఆయన వివరించారు.అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తనపై పెట్టుకున్న భరోసా నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉద్యోగ ఉపాధి కార్యాచరణ అమలులోకి వస్తుందని వివరించారు. అర్బన్, రూరల్ వారీగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అనేక స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు అందుబాటులో వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి అనుగుణంగా రామానంద తీర్థ సంస్థలో సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. 100 ఎకరాల స్థలంతోపాటు మెరుగైన వసతులు ఉన్నట్లు వారు గమనించారు. యూనివర్సిటీ స్థాయి కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.